# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
# మహబూబ్‌నగర్
శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com


## స్వామి వివేకానంద జయంతి



జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాలిటీ 24వ,వార్డులో కోట్ల ప్రశాంత్ రెడ్డి కౌన్సిలర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ మరియు స్వామి వివేకానంద జయంతిని 24 వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు మరియు పాల్గొన్న మహిళల ందరికీ బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగాజాతీయ సాహిత్య పరిషత్ జడ్చర్ల శాఖ అధ్యక్షులు పద్మ లీల,బాలమణి, విజయలక్ష్మి, విజే తలను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, నాయకులు నరసింహారావు, సాయన్న, కనకప్ప, శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ, ప్రశాంత్, గోవర్ధన్,కిరణ్, కర్ణాకర్, రాఘవేందర్, రాధాకృష్ణ, 24వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో 11986 దరఖాస్తులు



నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన గత నెల 28 ఈనెల 6 వరకు ఆయా గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు ప్రజా పాలన కార్యక్రమంలో 37 గ్రామపంచాయతీలలో 11986 దరఖాస్తులు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు తెలిపారు. బాలానగర్ మండలంలో మూడు గ్రూపులు విడిపోగా ఒక గ్రూపు మండల అభివృద్ధి అధికారి మరొక గ్రూపు మండల తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి మూడో గ్రూపు ఏపీవో విడిపోయి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులన్నీ కంప్యూటర్లో నిక్షిప్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం 1264 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఎక్కువగా మహాలక్ష్మి ,పెన్షన్లు గ్యాస్. కు ఎక్కువ దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ దరఖాస్తులన్నీ కంప్యూటర్లో నిక్షిప్తం చేసి రాష్ట్ర జిల్లా కేంద్రానికి పంపుతున్నట్లు తెలిపారు.

## అభివృద్ధి ఫలాలను అనుభవిస్తూ కాంగ్రెస్‌వి తప్పుడు ఆరోపణలు

- మంత్రి భూకబ్జాలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం
- మున్సిపల్ చైర్మన్ కోరామోని నర్సింహులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి పట్టణంలో అభివృద్ధి ఫలాలను అనుభవిస్తూ కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింహులు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ కోరామోని నర్సింహులు విలేకరులతో మాట్లాడారు. గురువారం పత్రికలతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మంత్రి అనేక భూకబ్జాలు దౌర్జన్యాలకు పాల్పడి వందల ఎకరాలు ఆక్రమించుకున్నారని ఆరోపణలను నిరూపిస్తే మేమందరం రాజకీయ సన్యాసం తీసుకుంటామని సవాల్ విసిరారు. అభివృద్ధికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్100 కోట్ల నిధులు తీసుకువచ్చిన జీవో కాపీని చూపించారు.. ఇప్పటికే కొన్ని వార్డ్ లలో పనులు ప్రారంభించాం. ఎమ్మెల్యే గారు పనులు నిలిపి వేయమని చెప్పారని కాంట్రాక్టర్ లు పనులు ఆపేశారని తెలిపారు. స్వప్రయోజనాల కోసం పార్టీ మారి కొందరు కౌన్సిలర్లు మా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు ఆరోపించారు. కౌన్సిలర్లను జోకర్లని కాంగ్రెస్ నాయకులు తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. విలేకరుల సమావేశం లో మూడ మాజీ చైర్మన్ గంజి వెంకన్న, డీసీసీబీ చైర్మన్ వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్స్ అనంత రెడ్డి, శ్రీనివాసులు,వేద , సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నవకాంత్, సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ- మిడ్జిల్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందే విధంగా అధికారులు కృషి చేయాలని సర్పంచ్ బాలమ్మ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మండలంలోని సింగం దొడ్డి, మంగలిగడ్డ తండా లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగం దొడ్డి గ్రామ సర్పంచ్ బాలమ్మ పల్లె తిరుపతి మాట్లాడుతూ ,2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశ నిలవాలని కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ దత్తు రెడ్డి గ్రామ ఉప సర్పంచ్ భారతమ్మ , బీజేపీఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు నరేష్ నాయక్,పంచాయతీ కార్యదర్శిలు జ్యోతి , యుగేందర్ వ్యవసాయ శాఖ నవతేజ,, వైద్య ఆరోగ్యశాఖ అధికారి,అంగన్వాడి టీచర్స్ ,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్,రవీందర్ గౌడ్ , నవీన్,విజయ్ కుమార్ ఉన్నారు.

## క్రీడలు మానసిక ఒత్తిడిని జయిస్తాయి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

క్రీడలు మానసిక ఒత్తిడిని జయిస్తా యని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సంద ర్భంగా బాలుర జూనియర్ కళాశాల మైదాన ంలో గురువారం ఉమ్మడి జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రికెట్ క్రీడకు ఇప్పుడు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నుండి జాతీయ స్థాయి లో క్రికెట్ ఆడే క్రికెట్ క్రీడాకారులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. ఇప్పుడు ఎంతోమంది ఔత్సాహికులకు ఐపిఎల్ తరహాలో ఎన్నో అవకాశాలు క్రికెట్ క్రీడాకారులకు ఉన్నాయి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రాజు, కిరణ్, వీరేష్, మైత్రోస్ రెడ్డి, శ్రీధర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు యువకులకు మానసికోల్లాసం :ఎంపీపీ

నవతెలంగాణ- మిడ్జిల్

క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసం, శారీరకంగా దృఢత్వం తో పాటు స్నేహ సంబంధాలు పెంచుతాయని ఎంపీపీ సుదర్శన్, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు గౌస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఎస్ఎస్ఎల్ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపిఎల్ సీజన్ 14 ను స్థానిక ప్రజాప్రతినిధులత కలిసి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసం, శారీరకంగా దృఢత్వం తో పాటు స్నేహ సంబంధాలు బలపడతాయన్నారు. గెలుపు ఓటములను సమానం గా స్వీకరించాలని తెలిపారు . 14 సంవత్సరాల నుండి క్రీడలు నిర్వహించడం ద్వారా యువకులలో ఎంతో చైతన్యం వస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు వెంకట్ రెడ్డి, మల్లయ్య మామిడిమాడ భాస్కర్, నిస్సర్,గోపాల్, శంకర్, రమేష్, రవీందర్ పాల్గొన్నారు.

## దివ్యాంగులు కాదు వెలుగులు విరజిమ్మే జ్యోతులు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దివ్యాంగులు కాదు వెలుగులు విరజిమ్మే జ్యోతులు మీరు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మహిళా , శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొని ప్రసంగించారు. బ్రహ్మ మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో మనసు ఆనందంతో ఉప్పొంగి పోయింది అని అన్నారు. చిన్నారుల మొకాలలో చిరునవ్వు కనిపించిందన్నారు. బ్రహ్మ మానసిక వికలాంగుల పాఠశాల సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా చుక్కా హరీష్ మహబూబ్ నగర్ జిల్లా బ్లైండ్ స్కూల్ బ్రాండ్ ను ప్రపంచానికి పరిచయం చేశారని ఆయన చెప్పారు.ఆరు గ్యారెంటీలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అమలు చేస్తామన్నారు.గన్నోజు శ్రీనివాస్ చారి, డాక్టర్ చిక్కా హరీష్ కుమార్, రెడ్డిస్ ఫౌండేషన్ తరుణ్ కుమార్ రెడ్డి, లయన్ నటరాజ్ గారిని సన్మానించారు. అనంతరం రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా 15 మందికి ట్రై సైకిళ్లను దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి.మధుసూధన్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ రవి నాయక్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ శివేంద్ర ప్రతాప్ , జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి, ( సిరాజ్ ఖాద్రీ, రెడ్ క్రాస్ అధ్యక్షుడు నటరాజ్,రెడ్డీస్ ల్యాబ్ ప్రతినిధి తరుణ్ కుమార్ రెడ్డి, అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓబన్న పోరాట స్ఫూర్తి భావి తరాలకు స్ఫూర్తి

మహబూబ్ నగర్ : స్వాతంత్ర్యం సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటిచెప్పాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న 217 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను గత ప్రభుత్వం మరిచిపోయిందని ఆయన చెప్పారు.స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని ఆయన చెప్పారు. అంతే కాదు వచ్చే జయంతి లోపు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహం ఏర్పాటు కు తాను కృషి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, వడ్డెర సంఘం సభ్యులు పి యాదయ్య, వెంకటయ్య , ఊశన్న, చంద్రయ్య, పి.సురేష్ , కె శ్రీను, వెంకటేష్ , యాదయ్య, రెడ్ క్రాస్ అధ్యక్షుడు లయన్ నటరాజ్, సిజె బెనహర్, మల్లు నర్సింహారెడ్డి, ఆర్ శేఖర్ నాయక్, లింగం నాయక్, వడ్డె నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల అయ్యేనా?

- సీఎంగా రేవంత్‌రెడ్డి కావడంతో పథకంపై ఆశలు
- మాట నిలబెట్టుకోని గత ప్రభుత్వం
- జీఓ 69 అమలు చేయాలని కోరుతున్న రైతులు
- పథకం పూర్తయితే పచ్చని పంటలతో సాగు భూములు



కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్‌రెడ్డి సీఎంగా పగ్గాలు చేపట్టడంతో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంపై మళ్లీ ఆశలు చిగురించాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నీరందని మెట్ట ప్రాంతాల రైతుల చిరకాల స్వప్నం నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం. ఆ కలను సాకారం చేయాలని, ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టాలని తొమ్మిదిన్నరేండ్ల క్రితం(2014 మే 23న) జీఓ విడుదలైంది. రెండు పర్యాయాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పథకం పూర్తి చేయడానికి పూనుకోలేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో ఆ ప్రాంతానికి సాగునీరందిస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పినా అమలుకు నోచలేదు. రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లి స్థానికుడు కావడం, సిఎం కావడంతో నారాయణపేట, మక్తల్, కొడంగల్ వాసుల కండ్లల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్రలు, బహిరంగసభలు జరిగాయి. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తేనే సాగు భూములకు నీరు అందుతుందని ఆయన అప్పటి సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. జలసాధన సమితి ద్వారా కూడా పాదయాత్రలు, ఆందోళనలు, సభలు జరిగాయి. పాలమూరు -రంగారెడ్డి ద్వారా కొడంగల్ వికారాబాద్‌కు సాగు నీరు ఇస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చింది. అయినా అడుగుకు ముందుకు పడలేదు. తాము అధికారంలోకి వస్తే.. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాంతాలకు సాగు నీరందిస్తామని రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని రైతులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల, శ్రీశైలం, నెట్టెంపాడు, బీమా కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల ద్వారా పాక్షికంగా సాగునీరు అందుతోంది. మక్తల్ ,కొడంగల్ ,నారాయణపేట ప్రాంతాలకు సాగునీరు అందడం లేదు. అందుకే బీమా ఎత్తిపోతల పథకంలో భాగమైన బూత్పూరు జలాశయం నుండి నాలుదు దశల్లో కామకుర్తి వరకు నీళ్లెత్తిపోసి అక్కడి నుండి గ్రావిటీ ద్వారా దౌల్తాబాద్ కొడంగల్ మీదుగా బొమ్మరాసిపేట వరకు చెరువులను నింపి లక్ష ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నాయి. జయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని 2005లో సీపీఐ(ఎం) నేతలు సైకిల్ యాత్ర చేసి అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అప్పుడే ఏడున్నర టిఎంసీల ద్వారా నారాయణపేట కొడంగల్ లిఫ్టును పూర్తి చేయాలని ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చారు. 133 కోట్ల 50 లక్షలతో పనులు పనులు ప్రారంభించేందుకు నాటి ప్రభుత్వం సంకల్పించింది. 3.36 కోట్లు ప్రాథమికు సర్వే కోసం,, 130 కోట్లు భూ సేకరణ కోసం కేటాయించాలని నిర్ణయించారు. 2014 మే 23న జీవో నెంబరు 69ని తీసుకొచ్చారు. మొదట పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జూరాల వెనక జలాలను తీసుకురావాలని అంచనాలు సిద్ధమైనాయి. ఆతర్వాత ముంపు అధికంగా ఉందని దిశ మార్పు చేసి.. శ్రీశైలం వెనక జలాల ద్వారానే పాలమూరు, రంగారెడ్డిని నిర్మాణం చేయాలనే నిర్ణయానికి వచ్చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను మొదట ఆయిదు రిజర్వాయర్లతోనే నిర్ణయించినా... ఆరో రిజర్వాయరు లక్ష్మీదేవిపల్లిని డిపీఆర్‌లో చేర్చారు. ఇప్పుడు లక్ష్మీదేవిపల్లి ఊసు లేదు. గత ప్రభుత్వంలో పూర్తిగా మరుగున పడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకం పూర్తవుతుందన్న ఆశతో రైతులు ఉన్నారు.

### కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలను మంజూరు చేయాలి

నారాయణపేట జిల్లా అతి వెనుకబడిన జిల్లా. ప్రతి ఏటా ఇక్కడి నుంచి లక్షల్లో వలసలు ఉంటాయి. కృష్ణానది సమీ పాన ఉన్నా.. సాగు నీరు లేదు. ఒక ప్రాజెక్టు అయి నా..నిర్మాణం జరగ లేదు. ఈ ప్రాంత వలసల నివారణతో పాటు సాగు భూములకు నీరు అందించడానికి ఏకైక మార్గం కొడంగల్ ఎత్తిపోతల పథకం. ఎట్టి పరిస్థితి లోనూ.. ఈ పథకం నిర్మాణం విషయంలో ప్రభుత్వం జాప్యం చేయవద్దు.

వెంకట్‌రాంరెడ్డి,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి
,నారాయణపేట జిల్లా

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఆందోళనలు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి




నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులను సమీకరించి ఆందోళనలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు జిల్లా జనరల్ బాడీ సమావేశం దిప్లా నాయక్ అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జనరల్ బాడీ జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి హాజరై ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ఉద్యోగ రైతాంగ నికి వ్యతిరేకంగా అనేక చర్యలు చేపట్టిందని. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను అరిస్తుందని వారు అన్నారు. విపరీతంగా ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని. మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రజలపై రుద్దుతుందని .దేశ స్వాతంత్రానికి పూర్వమే వచ్చిన కార్మిక చట్టాలను రైతు చట్టాలను తుంగలో తొక్కి కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను తెస్తుందని వారు ఆరోపించారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యపరుస్తూ ప్రైవేటు ను ప్రోత్సహిస్తుందని. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని సంవత్సరంలో రెండు కోట్ల ఉద్యోగాలను తొలగించిందన్నారు. నిరుద్యోగాన్ని విపరీతంగా పెంచి పోసిందని ఆమె అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడు తుందని కార్పొరేట్ మతోన్మాద ప్రభుత్వానికి చరమగీతం పలకాలని. నెల రోజులపాటు కార్మికుల కుటుంబాలను కలిసి ఇంటింటికి కరపత్రం పంచాల న్నారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లా డుతూ జిల్లాలో పారిశ్రామిక ప్రాంతంలో అనేక పరిశ్రమలు వెలుస్తున్న, స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం లేదని ఇతర రాష్ట్రాల వారిని పనిలోకి తీసుకుంటున్నారని వారికి కూడా వేతనాల్లో కోత అభద్రతాభావం యాజమాన్యాలు సృష్టిస్తున్నాయని పారిశ్రామిక కార్మికులను ఐక్యం చేయడానికి పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని సంఘటిత అసంఘటిత ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సోదర సంఘాలను కలుపుకొని ఉధృత పోరాటాల నిర్వహించాలని ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఇందులో సత్తయ్య వర్ధాగాలెన్న, తిరుమలయ్య చంద్రకాంత్ ,రాజ్ కుమార్, వేణుగోపాల్, వర్ధగాలన్న, గొనేల రాములు ,మణికొండ రాజు ,పడాల వెంకటయ్య ,గోనెల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కూనమనేనే అభినందన సభ

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో కొత్తగూడెం సీపీఐ పార్టీ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివ రావు అభినందన సభను నిర్వహిస్తున్నట్లు మండల సిపిఐ పార్టీ కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు, జిల్లా ప్రజా నాట్య మండలి అధ్యక్షులు తుపాకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అభిన ందన సభ ఉదయం11 గంటలకు సాయి గార్డెన్స్ లో ప్రారంభ మవుతుందని ఈ అభినందన సభకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ కూచి పూల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచిపూళ్ళ రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొం టున్నారని వారు తెలిపారు.

## కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం :ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యశాలలో పనిచేస్తున్న వైద్య ఉద్యోగుల కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మహ బూబ్నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమావేశ మందిరంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ , తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ (ఏఐట ీయూసీ) ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్స్ స్టిక్కర్స్ లను జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్ , తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ:ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యశాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సంక్షేమం పట్ల గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణి అవలంబించిందని దీని ఫలితంగా వైద్య ఉద్యోగులు కార్మికులు అనేక ఇబ్బందులు గురికావాల్సి వచ్చిందని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో వైద్య సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలకు ప్రాణదాతలు నిలిచారని అన్నారు.జిల్లా కలెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర సమయంలో ఆస్పత్రి కార్మికులు వైద్య సిబ్బంది చేసిన సేవలు సమాజం ఏనాటికి మరవబోదని గుర్తు చేశారు. వైద్య రంగా అభివృద్ధికి వైద్య ఉద్యోగులు శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బంది పునాది రాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి స్వర్ణ సుధాకర్ రెడ్డి ఆసుపత్రి సూపరి ండెంట్ డాక్టర్ జీవన్ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్ మాజీ సూపరి ండెంట్ సీనియర్ వైద్యులు డాక్టర్ సామెల్, టీఎన్జీవో నేత రాజేందర్ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్, రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ చైర్మన్ నటరాజ్ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం మధు సూదన్ రెడ్డి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్,ఆస్పత్రి సిబ్బంది కార్మికులు వరప్రసాద్, భాస్కర్,జే. నరసింహ మొగులన్న, దేవానంద్, యాదయ్య ,నైసన్ అంజి ,మహేష్ ,బాలకోటి అంజయ్య మల్లేష్, ప్రవీణ్ ,పద్మసత్యమ్మ ,ఇందిరా, లక్ష్మి, చంద్రకళ ,లక్ష్మి పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడలతోనే మహిళల ఐక్యమత్యం



నవతెలంగాణ- జడ్చర్ల

సంక్రాంతి క్రీడలతో పాటు ప్రజా సమస్యల పైన మహిళలు పోరాడు తామని , జడ్చర్ల మున్సిపల్ పట్టణం లోని 5వ వార్డు డబుల్ బెడ్ రూమ్ ఏరియా (ఎర్రగుట్ట) ఆవరణలో (అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం(అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో (సంక్రా ంతి క్రీడలు) లో భాగంగా మహి ళలకు ముగ్గుల పోటీలు నిర్వహి ంచారు. ఈ యొక్క సంక్రాంతి క్రీడలను మైనార్టీ సెల్ మండల నాయ కులు ఎండి మీనాజ్ పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఈ యొక్క క్రీడలను ఉద్దేశిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ మరియు ఐద్వా మహిళా సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ మున్సిపల్ పట్టణంలో కాలనీలలో మరియు గ్రామాలలో మహిళలు. యువకులు. విద్యార్థి విద్యార్థినులు సోదరా భావంతో ఐక్యమత్యం తో మెలిగేందుకు ఇది ఒక ప్రతీక అంటూ వారు మాట్లాడారు సంక్రాంతి క్రీడలతో పాటు ప్రజా సమస్యల పైన మహిళలు యువకులు, రైతులు వ్యవసాయ కూలీలు చైతన్యవంతమైన పోరాట ఉద్యమాలు నిర్వహించినప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా మారుతాయని వారు కొనియాడారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులను వార్డు కౌన్సిలర్ (నవనీత కొండల్) అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు డి నాగలక్ష్మి, ఎం అలివేలమ్మ ,దీపిక, సంధ్యారాణి ,జ్యోతి, లక్ష్మి దేవి, ఎల్ అలివేల తో పాటు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇ. యాదయ్య మరియు సురేందర్, రాజు క్రీడలలో పాల్గొన్న మహిళలు భవాని, శైలజ ,పద్మ, లక్ష్మి యాదమ్మ, స్రవంతి ,తులసి ,జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీ, పీఎంపీలతో సమావేశం

**వనపర్తిరూరల్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్లో గురువారం వనపర్తి డీఎంహెచ్ఓ జయచంద్ర మోహన్ వనపర్తి జిల్లా పీ.ఎం.పీ ఆర్ఎంపీలతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ , అసిస్టెంట్ డీఎంహెచ్ఓ అల్లే శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, సీరియస్ కేసులను గవర్నమెంట్ ఆసుపత్రులకు పంపించాలని, ఎక్కువ మోతాదు గల మందులను పేషెంట్లకు ఇవ్వరాదని సూచించారు.ప్రభుత్వం సూచించిన వైద్యం మాత్రమే చేయాలని ప్రభుత్వానికి మీరంతా సహకరించాలని కోరారు. ఎవరైనా ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం నడుచుకోని వారిపై చెట్ట రిత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి చిన్న డానియల్ వనపర్తి కాంగ్రెస్ పార్టీ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పురుషోత్తం రాష్ట్ర నాయకులు స్వామి నాయుడు కృపాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అలిపిరి వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ వనపర్తి టౌన్ అధ్యక్షుడు గంధం ప్రసాద్ జిల్లా కోశాధికారి విద్యాసాగర్ రెడ్డి జిల్లా నాయకులు భాషా నాయక్ వెంకటేశ్వర్లు సత్తార్ నరేందర్ యాదవ్ రాజశేఖర్ శ్రీనివాస్ రెడ్డి శశి కుమార్ జిల్లా ప్రచార కార్యదర్శి యూసుఫ్ జిల్లా మీడియా అధ్యక్షులు ఆంజనేయులు చెన్నకేశవులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## పూర్తి సమాచారంతో రావాలి : ఎమ్మెల్యే



**ఆత్మకూరు :** మండలంలోని నియోజకవర్గ కేంద్రం మక్తల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మె ల్యే వాకిటి శ్రీహరి హాజరై మాట్లా డుతూ.. సర్వసభ్య సమావేశాలు నామమాత్రపు సమావేశాలుగా వద్దని , ప్రతి ఒక్కరూ ప్రతి శాఖకు సంబంధించి అన్ని శాఖల వారు క ఏమి కావాలి అనే విషయాలతో, సమాచారంతో రావాలని కోరారు. అందుకు తనవంతు సహకారం అందిస్తానని, రాజకీయాలు వద్దని ,ఎందుకు అనగా ఈ పట్టణంలో ఉండి సర్పంచి నుంచి ఎమ్మెల్యే స్థాయికి వచ్చినందుకు తనవంతు సహాయ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. మండల ములోని ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు ,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ నమోదును పరిశీలించిన డైరెక్టర్



**ఆత్మకూరు :** ఆత్మకూరు మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్ సందర్శించారు.ఈ సందర్భంగా వారికి మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఇటీవల ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖా స్తులను వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది సోహెల్ , మహేష్,శివన్న, చెన్నయ్య పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలకు భయపడొద్దు

- వేగ గణితం పై విద్యార్థులకు మ్యాజిక్ షో
- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చంద్రయ్య

**పెబ్బేరు :** సమాజాన్ని పట్టిపీడిస్తున్న మూఢనమ్మకాలకు విద్యార్థినీ విద్యార్థులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, వేగ గణితం పై మ్యాజిక్షో షో ద్వారా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చంద్రయ్య అవగాహన కల్పించారు. గురువారం పెబ్బేరులో గల కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత, బాలికల ఉన్నత పాఠశాల, అదేవిధంగ మోడల్ హైస్కూల్ నందు విద్యార్థులకు గణితంలో భయం పోగొట్టడానికి సరదా గణితము స్పీడ్ మ్యాథ్స్ ఆధారంగా సులభంగా గణిత లెక్కలను ఏ విధంగా చేయాలో నేర్పించడం జరిగింది. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలపైన విద్యార్థులకు అవగాహన కలిగిం చేందుకు మ్యాజిక్ షో ఇవ్వడం జరిగింది. మంత్రగాళ్లు మోసగాళ్లు దొంగ బాబాలు చేసే వివిధ రకాల ట్రిక్కులు జిమ్మిక్కుల వెనక ఉన్నటువంటి సైన్సు రహస్యాన్ని పిల్లలకు అవగాహన కలిగేలా ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నాగ శేషు, అదేవిధంగా మండల ప్రధాన కార్యదర్శి వీరస్వామి, ఖాజా అదేవిధంగా వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## కాంగ్రెస్ పాలనలో అలంపూర్ అభివృద్ధి

**అలంపూర్ :** కాంగ్రెస్ పాలనలో అలంపూర్ అభివృద్ధి చెందబోతుందని కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అలంపూర్ నియోజకవర్గంను సంపత్ కుమార్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరనుందన్నారు. ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకమైన పదవిని అప్పగించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో గెలుపొందనున్నట్లు తెలిపారు.

## క్షయవ్యాధిపై అవగాహన

**ఆత్మకూరు :** ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం తిప్పడం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో టిబి వ్యాదిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు మండల పరిధిలోని తిపుడంపల్లి గ్రామంలో అమర చింత మండల పరిధిలోని నాగల్ కడుమూర్ గ్రామంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందంచే టీబీ వ్యాధి నివారణ ,బాల్యా వివాహల నిర్మూలన పలు అంశాలపై కళాబృందం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. రెండు వారా లకు దగ్గు ఉంటే తెమడ పరీక్ష చేయించుకోవాలని ప్రభుత్వం ఉచితంగా మందుల తోపాటు పోషకాహారంకు నెలకు రూ.500లు బ్యాంకులో ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ,ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆశా కార్యకర్తలు ,లలిత, అంజలి ,బాలేశ్వరి ,కళాబృందం సభ్యులు సువర్ణ, కృష్ణయ్య, బీ. రాజు ,నరసింహ ,సర్పంచులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టాలి : అదనపు కలెక్టర్

**నారాయణపేటటౌన్:** గ్రామపంచాయతీ పరిధిలో శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేయాలని జిల్లా అదనపుకలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరె న్స్ హాల్‌లో డీపీఓ, డీఎల్పీఓ, ఎంపీఓలతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీలలో శానిటేషన్ పనులపై సమీక్ష నిర్వహించారు. పంచా యతీల పరిధిలోశానిటేషన్ సిబ్బంది పనిచేస్తూ పరిశుభ్రత చర్యలు తీసుకో వాలన్నారు. రోడ్లు, కాలువలు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షిం చాలన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ బదిలీ

**అలంపూర్ :** అలంపూర్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అహమ్మద్ షరీఫ్ మహబూబ్ నగర్ కు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న మహమ్మద్ షరఫ్ ను గురువారం మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, సిబ్బంది నారాయణ, మద్దిలేటి, వార్డ్ ఆఫీసర్లు ఆంజనేయులు, నిలీష్ కుమార్, రహిమాతుల్లా, శేక్షావల్లి, రామకృష్ణ, కౌన్సిలర్లు సుదర్శన్ గౌడ్, పుష్పలత, లక్ష్మీదేవమ్మ, సుష్మ, అల్లాబకాష్ , దండోరా మద్దిలేటి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఓటర్ల పేర్లు తొలగించాలి : కలెక్టర్



**నారాయణపేటటౌన్ :** డబుల్ ఓటర్లుగా పేర్లు నమోదయి ఉంటే తొలగించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ పై రివ్యూ నిర్వహించారు. జిల్లాలో డబల్ ఓటర్లు మరణించిన ఓటర్లు ఉంటే వాటిని పరిశీలించి తొలగించాలన్నారు. ఫామ్ 7,8 వచ్చిన వాటిని పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. పి ఎస్ ఈ, డి ఎస్ ఈ చేయాలని తెలిపారు. ప్రతి ఓటర్ ఫోటో తప్పకుండా ఉండాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. కోర్ట్ కేసులు,ఆర్టిఐ ద్వారా దరఖాస్తులు నేడు పంపాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఆర్డీవో రామచందర్ తాసిల్దార్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యేలు

**మరికల్ :** మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ అందిస్తామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో తహసీల్దార్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేలు పాల్గొని లబ్ధిదారులకు. 63 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి గ్రామ గ్రామాన ప్రజల సమస్యలు తెలుసుకున్నామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మరికల్ ,ఎలిగండ్ల ,పసుపుల, రాకొండ, పూసల్పాడు ,పీసీ కుంట , మాధవరం, తీలేరు ,పల్లె గడ్డ, వెంకటాపూర్, వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ ఐ ,శ్రీశైలం, సీనియర్ అసిస్టెంట్, గోపాల్ రావు, మరికల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హరీష్, కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు వినీతమ్మ, ధన్వాడ మండల సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, సూర్య మోహన్ రెడ్డి, ఓబీసీ జిల్లా చైర్మన్ గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య, కాటేకొండ ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, కట్టప్ప, కేడీ ఆర్, మరికల్ గ్రామ సర్పంచ్ కే గోవర్ధన్, తీలేరు గ్రామ సర్పంచ్ రేవతమ్మ, మరికెల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెంట మీది సత్తన్న, వాడు నెంబర్ రామకృష్ణ రెడ్డి,రాకొండ మాజీ ఉపసర్పంచ్ నరహరి, చెక్కులపంపిణీ లబ్ధిదారులు , మండల పరిధిలోని గ్రామాల సర్పం చులు , ఎంపీటీసీలు, చెక్కు పంపిణీ లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పామాయిల్ గెలల స్వీకరణ కేంద్రం ప్రారంభం**

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర నూనే గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మరికల్ మండలకేంద్రంలో రాయచూర్ రోడ్డుకు మందిపల్లి వెంకటొరెడ్డి రైస్ మిల్ దగ్గర పామాయిల్ గెలల స్వీకరణ కేంద్రాన్ని గురువారం నారాయణపేట, మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు చిట్టెం పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ ఆయిల్ ఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థ నారాయణపేట జిల్లాలో పామాయిల్ రైతులకు అవగాహన తరగతులు లేక చాలామంది ముందుకు రావడం లేదని,రైతులకు వీటిపై రైతులకు అవగాహన నిర్వహిస్తే రైతులు ఆయిల్ ఫామ్ తోటలు పెంపకరానికి ముందుకు వస్తారని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటలో నూ తన పద్ధతులు, అంతర్ పంటల నిర్వహణ, మంచి మేనే జ్మెంట్ పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని కోరారు.





**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి : ఎమ్మెల్యే**

**ఊట్కూర్ :** ప్రభుత్వ పాఠశాలలకు బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మక్తల్ నియోజకవర్గం శ్రీహరి అన్నారు. గురువారం మక్తల్ పట్టణంలో పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి నూతన సంవత్సర , సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్య-వైద్యం-వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని, మక్తల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు నాణ్యమైన విద్యను అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. 317 జి.ఓ బాధిత ఉపాధ్యాయుల సమస్యను, బదిలీలు-పదోన్నతులు, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా గౌరవ అధ్యక్షులు యం లక్ష్మారెడ్డి, యు. వెంకటయ్య, నరసింహ రెడ్డి, తిరుపతి, జి చంద్ర శేఖర్, తిరుమల్ రావు, గోపాల్, యం శ్రీనివాస్ రావు, సి నాగరాజు, సిద్దిలింగప్ప పాటిల్, సురేందర్, జి రమేష్, లక్ష్మారెడి మరియు మక్తల్, మాగనూర్, కృష్ణ, నర్వ, ఉట్కూర్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, యల్లప్ప, శ్రీనివాస్, భాస్కర్, నరేందర్, తిమ్మన్న, విరుపాక్షప్ప, దండు శేఖర్, వెంకటేష్, శివశంకర్ తో పాటు ఆయా మండలాల గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, బలరాం, ఆశప్ప, క్రీయాశీల విదుర్, బాబు, మారుతి, వెంకటేష్, రాంకిరణ్, వరుణ్, అశోక్, రాజు, వివవేకనంద, ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, ఖాసిం అలీ, సాయి బాబు ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు క్రమశిక్షణతో చదవాలి : ఏఎస్ఐ శ్రీదేవి



**మరికల్ :** విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఏఎస్ఐ శ్రీదేవి సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. విమెన్ సేఫ్టీ వింగ్ , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్ ఇంచార్జ్ ఏఎస్ఐ శ్రీదేవీ ఆధ్వర్యంలో మరికల్ మండలం, కన్మనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవీ మాట్లాడుతూ..ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్త వయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్య వివాహాలకు ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రతకు షీ టీమ్స్ పనిచేస్తుందని,ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,1098,181,112 లకు ఫోన్ చేసి పోలీసు , ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై,చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు సమీనా, బాలరాజు, లయాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్డెర సంక్షేమానికి ఓబన్న కృషి ఎనలేనిది

- నియోజకవర్గ అధ్యక్షులు వడ్డే కృష్ణ

**మదనాపురం :** వడ్డెర సంక్షేమానికి ఓబన్న యెనలేని కృషి చేశారని దేవరకద్ర నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే కృష్ణ తెలిపారు. గురువారం వడ్డెర ఓబన్న జయంతిని మదనాపురం మండలంలోని గ్రంథాలయ ఆవరణలో వడ్డెర కులస్తులందరు ఘనంగా చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమాలు చేసి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డెర ఓబన్న అని కొనియాడారు.ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మండల వడ్డెర సోదరులు, నాయకులు పాల్గొన్నారు.



**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో గురువారం గాంధీ చౌక్‌లో వడ్డే ఓపన్న 217వ జయంతి వేడుకలను వడ్డెర మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో వడ్డెరా ములు, గోపాల్ ,గోవిందు, రమేష్, అంజి ,నరసింహ్మా ,టాంకి ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా.. సంక్రాంతి సంబురాలు





**ఇటిక్యాల :** మండలంలోని ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలను 10వ తరగతి విద్యార్థినులకు నిర్వహించారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని అభినం దించారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండి వంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూ డవ రోజు గోపూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా జరుపుకుంటారని విద్యార్థులకు అర్థమయ్యే విధానంలో సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి . డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి కరస్పాండెంట్ మధులిక రెడ్డి . సంధ్యా ొండ్డి ప్రిన్సిపాల్స్ నందిని కేని వెంకటేశ్వరరావు , ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఒకరినొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు.

**ముగ్గుల పోటీలు**

**పెబ్బేరు :** పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తేదీ :14 /1/2024 (ఆదివారం) ఉదయం 10 గంటలకు మార్కెట్ యార్డ్ పెబ్బేరు లో సంక్రాంతి పండుగ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పెబ్బేరు మున్సిపాలిటీ, 12 వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిల ఆధ్వర్యంలో సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు ఎవరికి వారే ముగ్గుల సంబంధించిన రంగులు తీసుకొని రావాలని కోరారు. విజేతలకు రూ.5000/- (మొదటి బహుమతి) రూ.3000/- (రెండవ బహుమతి ) రూ.2000/- (ముడవ బహుమతి )లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఆత్మకూరు :** ఆత్మకూరు మున్సిపాలిటీలో గురువారం ప్రగతి హై స్కూల్‌లో ప్రతి సంవత్సరం నిర్వహించే సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ముగ్గురు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులను అభినందిస్తూ ,శుభాకాంక్షలు తెలియజేస్తూ బహుమతులను ప్రదానం చేశారు. అలాగే ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ హాజరై పోటీలలోప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులను ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తబ్సుమ్ మోసిన్, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, లక్ష్మీ దేవమ్మ, మద్దిలేటి ,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక సమావేశం

**పెబ్బేరు :** పెబ్బేరు పురపాలక కేంద్రం కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, కమిషనర్ ఆదిశేషు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వనపర్తి ఎమ్మెల్యే టీ మేఘారెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మున్సిపల్ పాలకవర్గం, అధికారులు హాజరుకావాలని చైర్‌పర్సన్ కోరారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**పెబ్బేరు :** పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి శుక్రవారం కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 114 మంది షాదీ ముబారక్ , కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొనాలని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## నేటి నుంచి సంగినేనిపల్లిలో ..
## మండలస్థాయి వాలీబాల్ పోటీలు

**వీపనగండ్ల :** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని సంగినేనిపల్లిలో ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం నుంచి 13వ తేదీ వరకు పోటీలను గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూ.10016, రెండో బహుమతిగా రూ. 5016లు అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడల్లో క్రీడాకారులు,యువకులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## రేపటి నుంచి సంక్రాంతి క్రీడాపోటీలు

**వీపనగండ్ల :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలకేంద్రంతో పాటు బొల్లారం, సంగినేనిపల్లి, గోవర్ధనగిరి తదితర గ్రామాల్లో శనివారం నుంచి 15వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ , ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘాల జిల్లా నాయకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో కబడ్డీ ,వాలీబాల్, క్రికెట్, రన్నింగ్, ఖో ఖో, ముగ్గులు, పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ఆయా గ్రామాల్లోని యువకులు క్రీడల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## 22నుంచి ప్లాస్టిక్ సర్జరీ శిబిరం

**వనపర్తి :** పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ , రామ్ కి ఫౌండేషన్ , గ్రీన్స్ లాండ్స్ ఆఫ్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రహణ మొర్రి, కాలిన గాయాలతో అవయావల వంకరలను సరిచేయడం, జన్యుపర లోపంతో శరీరపై విపరీత వెంట్రుకల పెరుగుదల నివారణకు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపును నిర్వహించనున్నట్లు నిర్వహకులు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ రాంకీ ఫౌండేషన్ చైర్మెన్ మువ్వ రాంరెడ్డి, గ్రీన్స్ లాండ్స్ ఆఫ్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు విద్యాభూషన్, డాక్టర్ గులాబీ రాణీ గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 5వ తేది వరకు 15 రోజుల పాటు ఈ ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపును ఏర్పాటు చేయ నున్నట్లు పేర్కొన్నారు. నేటి నుంచి తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఈ మెగా ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు అమెరికాకు చెందిన వైద్యుల బృందం చే నిర్వహించడం జరుగుతుందన్నారు.హైదరాబాద్ నగరంలోని సీతారాంబాగ్లోని డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్టు ఆసుపత్రిలో చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7816079234, 9848241640, 9542433427ను సంప్రదించాలని కోరారు.

## ఎక్లాస్‌పూర్ తిమ్మప్పను దర్శించుకున్న ఎమ్మెల్యే



**నారాయణపేటటౌన్ :** నారాయణపేట మండలంలోని ఎక్లాస్‌పూర్ గుట్టపై వెలసిన తిమ్మప్పస్వామిని గురువారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి దర్శిం చుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా తిమ్మప్ప దేవాలయన్ని సందర్శించడంతో ఆలయ పూజారులు, గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దర్శించు కోవడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి మరియు ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం అమావాస్యని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సదాశివరెడ్డి, బోయ శరణప్ప,ఉశప్ప ,భాస్కర్ రెడ్డి, సర్పంచ్ జమున బాయి,బోయ ఆనంద్, అఖిల్ రెడ్డి,సందీప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షల మెటీరియల్ పంపిణి



**నవతెలంగాణ- తెలకపల్లి**

మండల పరిధిలోని వట్టిపల్లిగ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం గురుకుల ప్రవేశ పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ ఎత్తపు శృతి విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ లు తెలిపారు. 8000 రూపాయల వ్యయంతో చిలుకూరు గురు కుల పాఠశాలలో చదువుతున్న దాత నందకిషోర్ ఈ మెటీరియల్ పంపించారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శృతి విష్ణు ఎంపీటీసీ ఉమాదేవి, ఉప సర్పంచ్ బిచ్చులు, దాతనందకిషోర్ పాల్గొన్నారు.


నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com




## సంక్రాంతి సంబరాలు ప్రారంభం



**నవతెలంగాణ-తెలకపల్లి**

మండల కేంద్రంలో, పరిసర గ్రామాలల్లో సంక్రాంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో చిన్నారులు నిర్వహించారు. రంగురంగుల రంగవల్లులు( ముగ్గులు) విద్యార్థుల వేషధారణలు మండల ప్రజలను అలరించాయి.అదేవిధంగా మండల కేంద్రంలోని కేకే రెడ్డి, సిద్ధార్థ, శాంతినికేతన్ , మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆసక్తిగల విద్యార్థులకు సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, సలహాదారులు కే రఘురాం రెడ్డి, ప్రిన్సిపల్ బాలు ,స్వరూప, భాగ్యమ్మ, అనిత, షైనీ, పాష మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి : కలెక్టర్



**నవతెలంగాణ - కందనూలు**

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ను అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్ కే సీతారామారావులతో కలిసి జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ. ప్రతి రెవిన్యూ ఉద్యోగి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో రెవెన్యూ ఉద్యోగులు ముందుండాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఐదు గ్యారెంటీ ల దరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదులో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఉద్యోగులకు, అధికారులకు అవసరమైన మంచి సమాచారంలో డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. రెవెన్యూ ఉద్యోగస్తులకు కలెక్టర్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... .గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పరంగా సేవలు అందించేందుకు రెవెన్యూ ఉద్యోగస్తులు పునరంకితమౌతూ రెవెన్యూ శాఖను పూర్వ వైభవంగా రెవిన్యూ సిబ్బంది పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజ్, జిల్లా అధ్యక్షుడు యం. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాజమైనుద్దీన్, జిల్లా కోశాధికారి కరుణాకర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, తబిత రాణి, కార్తీక్ కుమార్, శ్రీనివాసులు, ఇబ్రహీం, సైదులు తహసిల్దార్లు జాకీర్ అలీ, డిప్యూటీ తాసిల్దార్లు ఖాజమైనదిన్ రఘు రెవిన్యూ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతంగా చేపట్టాలి

బాలల పరిరక్షణ కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై పోలీసు, విద్య, వైద్య, కార్మిక, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాలల సంక్షేమ సమితి అధికారులు, సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జిల్లాలో జనవరి 1 నుంచి ప్రారంభమైందని జనవరి 31 వ తేదీ వరకు రానున్న 20 రోజుల వరకూ అన్ని శాఖల సమన్వయంతో కృషి చేసి తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలను అక్రమ రవాణాకు, నిరాదరణకు గురవుతున్న బాలలను గుర్తించి వారి పునరావాసానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా 20 రోజులు జరిగే ఈ కార్యక్రమం పై అందరూ ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. బాలల పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు. ఇందుకోసం నాగర్ కర్నూలు, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ డివిజన్లుగా మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు, ఒక్కొక్క బృందంలో పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, నలుగు పోలీసు కానిస్టేబుల్స్, ఒక లేబర్ ఆఫీసర్ బాలల పరిరక్షణ అధికారి, చైల్డ్ లైన్ అధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధితో కూడిన బృందాలు పకడ్బందీగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లా కేంద్ర సమీపంలో శిశు గృహ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కావలసిన భూమిని కేటాయించేందుకు కలెక్టర్ సనుకూలంగా స్పందించారు.జిల్లాలో ఇప్పటివరకు వివిధ పనుల్లో బల కార్మికులుగా పనిచేస్తున్న 27 మంది అమ్మాయిలను కేజీబీవీల్లో నమోదు చేయించి విద్యాభ్యాసన కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు ఎస్పి రామేశ్వర్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ లక్ష్మణరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, జిల్లా లేబర్ అధికారి షఫీ ఉద్దీన్, బాలల పరిరక్షణ అధికారి శ్రీశైలం, జి సి డి ఓ సూర్యచైతన్య, వివిధ శాఖల మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్య్ర పోరాటంలో వడ్డే ఓబన్న పాత్ర కీలకం

**నవ తెలంగాణ- కందనూలు**

స్వాతంత్ర్య సమరయోధులు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని నాగర్ కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి అన్నారు. గురువారం రేనాటి గడ్డ తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధ్యక్షుడు బీసీల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 217 జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటిసారిగా అధికారికంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి మాట్లాడుతూ. స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డె ఓబన్న చిరస్మణీయుడని అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన యోధుడు వడ్డె ఓబన్నఅని కొనియాడారు.కార్యక్రమంలో వడ్డెర జిల్లా అధ్యక్షులు బంగారయ్య , వడ్డెర సంఘం నాయకులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, సివిల్ సప్లై డి ఎం బాలరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసర్ల వెంకటస్వామి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండాల వెంకటస్వామి, వడ్డెర సంఘం నాయకులు శ్రీశైలం డాక్టర్ కురుమూర్తి వెంకటస్వామి సుధాకర్, తిరుపతయ్య, సుబ్బయ్య మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**నవతెలంగాణ- కందనూలు**

జనవరి 10 11 నాగర్‌కర్నూల్ జిల్లా దివ్యాంగులు అందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిడబ్ల్యూఓ వెంకటలక్ష్మీ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు భవన్ లో జరిగిన డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మరియు సిడ్బీ ఆధ్వర్యంలో దివ్యాంగుల రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడ్బీ నుండి రామకృష్ణ డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ నుండి పిఎస్ శ్రీనివాస్ ఉదయ్ మాట్లాడుతూ చిన్న చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైన దివ్యాంగులకు గుర్తించి వారికి వారి ప్రతిభకు తగ్గట్టు వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని 27 మందికి అందజేశారు. సిడ్బి ప్రతినిధి రామకృష్ణ డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు పిఎస్ శ్రీనివాస్ కే ఉదయ్,జిల్లా కోఆర్డినేటర్ రవీందర్ దివ్యాంగుల కమ్యూనిటీ లీడర్స్ బాలీశ్వర్ ముల్గర పరశురాములు ,ఆనంద్ తదితరులు ఉన్నారు.

## మన్ శెటి కురమయ్యకు ఘన నివాళి

**నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్**



కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామానికి చెందిన మన్ శెటి కురమయ్య అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలిసి మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి మన్ శెటి కుం˘మయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెటీరియల్స్ అందజేత



**నవతెలంగాణ- కోడేరు**

మండల పరిధిలోని మైలారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యా యుడు ఆంజనేయులు మాట్లా డుతూ కొల్లాపూర్ మహాదేవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్. గోపాల్ సహ కారంతో విద్యార్థులకు స్టడీ మెటీ రియల్ అందజేసినట్లు ఆయన తెలిపారు. జీవితంలో ఎన్నో ఒడు దుడుకులు ఉంటాయని వాటిని అధికమించి ఉన్నత స్థాయికి చేరాలని పేద పిల్లలకి సేవా చేయడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయ బృందం మల్లయ్య, ఈశ్వర్,విష్ణు, బాటసారి, పిఎస్ హెచ్ఎం కురుమయ్య, అగ్గురయ్య పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**నవ తెలంగాణ - తాడూర్**

స్వామి వివేకానంద జయంతి వేడుకలని తాడూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశాన్ని అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన మహా మేధావి అని అన్నారు అదేవిధంగా సంక్రాంతి సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులు ముగ్గులు వేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. యాదిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు అర్జున్ ఎంపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు ప్రమోద్, విష్ణుమూర్తి, శ్రీనివాస్, వెంకటయ్య శివలీల, ప్రవీణ్, రేణుక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

**కందనూలు :** జనవరి 12 న వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకుని నేడు జిల్లా పరిషత్ హైస్కూల్ (బాయ్స్ ) నాగర్ కర్నూల్ నందు జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి/ ఛైర్మన్ డా.కె. సుధాకర్ లాల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ గారు మాట్లాడుతూ...ప్రతీ సంవత్సరం జనవరి 12 రాగానే... భారతీయులంతా యువజన దినోత్సవం జరుపు కుంటారు. అందుకు ప్రధాన కారణం స్వామి వివేకానంద. ఆయన జయంతి సందర్భంగా... ఏటా దీన్ని నిర్వహిస్తారనీ రామకృష్ణ పరమహంస దగ్గర అన్ని బోధనలూ, భారతీయ సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, యోగా వంటివి తెలుసుకున్న వివేకానంద.. వాటిని అమెరికా సహా చాలా దేశాలకు వెళ్లి బోధించారు. అలా ఆయన భారత గొప్పదనాన్ని విదేశీయులకు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మేమెంటో తో పాటు సర్టిఫికెట్ నీ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ శ్రీధర్,జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ డి. కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, పాటశాల కన్వీనర్ శ్రీలత ఉపాధ్యాయులు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనానికి నిప్పు కేసు నమోదు

**నవతెలంగాణ-గండీడ్**

ద్విచక్ర వాహనానికి నిప్పంటించిన ఘటన మండలంలోని సల్కర్ పేట్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన కొండగండ్ల అంజయ్య ఇంటి ముందు బుధవారం రాత్రి తన యొక్క ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాన్ని అందరూ నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారని బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్ల మెంట్ టికెట్ తనకే కేటాయించాలి

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య....

**నవతెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి**

స్థానికులకే నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ ను కేటాయించాలని డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య అన్నారు. గురువారం హైదరాబాదు గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి గారిని తెలంగాణ రాష్ట్ర పీసీసీ ఇంచార్జ్ మహేష్ కుమార్ గౌడ్ గారిని నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారిని తన అనుచర గణంతో కలిసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు కూడా వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన నాయకులే ఉన్నారని వారి వల్ల ఈ పార్లమెంట్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకో లేదన్నారు. స్థానికుడైన తనకు టికెట్ ఇచ్చినట్లయితే గెలుపు సునాయసమవుతుందని అలాగే నియోజకవర్గం అభివృద్ధికి అంకిత భావంతో పని చేసి అభివృద్ధి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను గత 30 సంవ త్సరాలుగా వైద్య వృత్తిలో ఉంటూ నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట కల్వకుర్తి వనపర్తి నియోజకవర్గాల వారికి వైద్య సేవలు అందిస్తూ ఆయా నియోజకవర్గాల ప్రజలతో కార్యకర్తలతో నాకు తత్సంబంధాలు ఉన్నాయని పై నియోజకవర్గ ప్రజలకు తాను ఎంతో సుపరిచితుడనని అలాగే గతంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున పై ఐదు నియో జకవర్గాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలతో కార్యకర్తలతో తనకు ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు తాను 1996 నుంచి ఎంపీ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నానని అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారి పోతుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడం జరిగిందని అన్నారు 2014 సంవత్సరంలో అధిష్టానం నిర్ణయం మేరకు నంది ఎల్లయ్య గారి గెలుపును తన భుజస్కందాలపై వేసుకొని గెలిపించుకోవడం జరిగిందని అలాగే 2019 సంవత్సరం ఎన్నికలలో తాను పార్లమెంట్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేయగా మాజీ పార్లమెంటు సభ్యుడు మల్లురవి గారికి ఈ ఒక్కసారి చివరి అవకాశం ఇద్దామని 2024 లో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తప్పనిసరిగా మీకు అవకాశం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం హామీ ఇవ్వడంతో తాను ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నట్టు తెలిపారు. అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గారు కూడా 2024 ఎన్నికలలో పార్లమెంట్ టికెట్ మీకే ఇప్పిస్తానని ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరడంతో తన ప్రయత్నాన్ని విరమించుకున్నానని తెలిపారు .తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాసు మున్షి పిసిసి ఇంచార్జ్ మహేష్ కుమార్ గౌడ్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గార్లను కలిసిన వారిలో జెట్టి వెంకటేష్ ,చంటి, మధు జంబులయ్య, జంపుల తిరుపతయ్య సూరి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

- అచ్చంపేట కల్వకుర్తి శాసనసభ్యులు వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి

**నవతెలంగాణ- కందనూలు**



జిల్లా సమస్యల పరిష్కారానికి, వసతి గృహాల విద్యార్థుల విద్య అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమ పథకాలకు అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి లు కోరారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి అధ్యక్షతన కొనసాగిన స్థాయి సంఘాల సమావేశానికి కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరయ్యారు. జిల్లాలోని విద్య సంక్షేమ వసతి గృహాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు. గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, వైద్యం, విద్య, అటవీ శాఖ, జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, మైనారిటీ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్, మిషన్ భగీరథ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకులు, ట్రైబల్ వెల్ఫేర్, గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ తదితర శాఖలపై రాత్రి 7:30 గంటల వరకు సుదీర్ఘంగా ప్రతి శాఖలో ఉన్న సమస్యలపై చర్చించారు. అధికారుల నిర్లక్ష్యం తో షెడ్యూల్డ్ కులాలు, గురుకుల హాస్టల్లలో విద్యార్థుల వసతులపై విద్యపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా పేద విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని జాప్యం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు .అత్యంత పేద వర్గానికి చెందిన విద్యార్థుల భవిష్యత్ భావితరాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం నిర్వహించే విద్య నభ్యసిస్తున్న ఇన్స్టిట్యూషన్ల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కిందిస్థాయి అధికారులు ఉన్నత అధికారులను, ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఏ అధికారి నిర్లక్ష్యంతోను పేద ప్రజల సంక్షేమం విద్యార్థుల విద్యకు ఏలాంటి ఆటంకం కలగకూడదని ఆయన సూచించారు. గురుకుల విద్యాలయాల్లో గత ఏడు మాసాల నుండి బిల్లులు రాకపోవడం సమస్యపై ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే నిధులు విడుదలయ్యేలా చూస్తామని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.రానున్న వేసవి కాలంలో జిల్లాలోని ఏ గ్రామంలో కూడా ఎలాంటి త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పనిచేసే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన కొనసాగించాలని ఆయన కోరారు.స్థాయి సంఘాల సమావేశాలకు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ శాంత కుమారి సూచించారు.స్థాయి సంఘాల సమావేశపు అన్ని శాఖల అంశాల వారీగా చర్చించినట్లు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తెలిపారు.స్థాయి సంఘాల సమావేశానికి అచ్చంపేట కల్వకుర్తి శాసన సభ్యులు హాజరై ప్రతి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ఉష, జడ్పిటిసి సభ్యులు ఏవీఎస్ రెడ్డి, శ్రీశైలం, దయాకర్ రెడ్డి, రాంబాబు, ప్రతాపరెడ్డి, మంత్రియా నాయక్, గౌరమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో ప్రతి ఒక్కరు రాణించాలి



**నవతెలంగాణ - ఉప్పునుంతల**

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం దేవాదరికుంట గ్రామంలో ఈ సంవత్సర సీజన్ సివికె టీం క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ లో గురువారం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రైజెస్ అధించిన అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శేఖర్ గౌడ్ ఈ కార్యకమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్టూరి, రేణయ్య, ప్రధానకార్యదర్శి రాత్లావత్ కృష్ణ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల :**మండల పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామంలో గురు వారం పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యా ర్థులు సాంప్రదాయ బద్ధంగ వస్తున్న ఆచార సంప్రదాయాలు పాటిస్తూ బాలికలు చాలా ఆనందంగా, అందంగా ముగ్గులు వేసి అలంక రించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చైతన్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల :** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం తాడూరు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో గురువారం సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల యందు ముగ్గుల పోటీలు మరియు పతంగులు ఎగురవేయడం జరిగింది. ఈ పోటీల్లో బాలికలకు సీనియర్స్ జూనియర్స్ విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ బహు మతులకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాలిక్, ఉపాధ్యాయులు వెంకట్రావు, సుమిత్ర భాయ్, గోపాలమ్మ, శ్యామల, గోపి పాల్గొన్నారు.

**వెల్దండ :**వెల్దండ మండలం పరిధిలోని కుర్ర ఎక్స్ రోడ్ సమీపంలోని శాస్త్ర ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల యజమాన్యం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ రవితేజ , పి ఈ టి మల్లేష్ నాయక్ , ఉపాధ్యాయులు జాకీర్ బాషా ,నరేష్, విజయలక్ష్మి , ఫజిలత్, రూబీనా ,సౌజన్య ప్రియాంక, శిరీష ,సంధ్య తదితరులు. పాల్గొన్నారు.



## గడువులోపే సీఎంఆర్ రైస్ అందించాలి

- అదనపు కలెక్టర్ కె సీతారామారావు



**నవ తెలంగాణ- కందనూలు**

ఖరీఫ్ 2022-23 సీఎంఆర్ రైస్ గడువు లోపు అందించాలని మిల్లర్లకు జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ కే సీతారామారావు సూచించారు. గురువారం సాయంత్రం సంబంధిత అధికారులు, మిల్లర్లతో సీఎంఆర్ రైస్ పై సంబంధిత శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సీఎంఆర్ రైస్ అందించడంలో అలసత్యం వహించవద్దని ఈ నెల 30 వరకు ఇచ్చిన గడువు లోపు పెండింగ్ సీఎంఆర్ రైస్, ఎఫ్సీఐకి అందించాలని సూచించారు.జిల్లాలో ఇంకా 52శాతం సీఎంఆర్ రైస్ పెండింగ్ ఉందని,ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని 109 మిల్లర్లకు 92 వేల 897మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ ఎఫ్సిఐకి అందించాల్సి ఉండగా ఇప్పటివరకు 44 వేల 153 మెట్రిక్ టన్నుల రైస్ అందించడం జరిగిందని మిగతా 48 వేల 744 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ ఈ నెల 30 లోపు అందించాలని లేనియెడల సంబంధిత మిల్లర్ల పై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. సీఎంఆర్ పెండింగ్ 109 మిల్లుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ స్వామి కుమార్, డీఎం బాలరాజ్, మిల్లర్లు, సంబంధిత డీటీలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ఫుల్ .. ప్రజాప్రతినిధులు నిల్.



**నవతెలంగాణ - ఊరుకొండ**

ఊరుకొండ మండల సరసభ్య సమావేశం అధికారులు ఫుల్ ప్రజాప్రతినిధులు నిల్ అన్న చందంగా కొనసాగింది. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ బక్కరాధజంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. సర్వసభ్య సమావేషానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖ యొక్క ప్రగతి నివేదికలను సభకు వివరించారు. మండలంలో 16 గ్రామ పంచాయతీలకు గాను ఒకే సర్పంచ్.. ముగ్గురు ఎంపీటీసీలు మరియు కోఆప్షన్ నెంబర్ మాత్రమే మండల సరసభ్య సమావేశానికి హాజరు కావడం గమనార్హం. విద్యుత్ శాఖ అధికారులు తమ శాఖ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులు అన్ని గ్రామాల్లో పూర్తిచేయాలని కోరారు. మండలంలో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో ఎంపిటిసి సభ్యులు కలిమిచర్ల గోపాల్, ఈశ్వరమ్మ కో ఆప్షన్ సభ్యులు కలీం పాషా, గుండ్లగుంటపల్లి సర్పంచ్ ఆంజనేయులు, తహసీల్దార్ చెన్నకిష్టన్న, ఎంపీడీవో ప్రభాకర్, ఎంఈఓ బాసు నాయక్, మండలంలోని అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆధునిక పద్ధతుల ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..

**- ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్**

**నవ తెలంగాణ వెల్దండ**

విద్యార్థులు ఆధునిక పద్ధతుల ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోతేపల్లి , రాచూర్ , ఉమ్మడి మండల పరిధిలోని జూపల్లి గ్రామాలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన పుస్తకాలను 10 వ తరగతి విద్యార్థులకు రమేష్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ.. మంచి ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ రాఘవేందర్ రెడ్డి స్కాన్ అండ్ లెర్న్ కార్యక్రమం ద్వారా 10 వ తరగతి విద్యార్థులకు పుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వావిళ్ళ వెంకటమ్మ , కొంగల్ల జయమ్మ , మల్లీశ్వరి, ఉప సర్పంచ్ జంగమ్మ , మాజీ సర్పంచ్ అంతయ్య మాజి సింగల్ విండో డైరెక్టర్ శ్రీ శైలం, మాజీ పోలీస్ పటేల్ వెంకట్ రావ్ , నాయకులు బాలరాజు , సలేశ్వరం వడ్ల యాదయ్య , జయరామ్ , హెడ్ మాస్టర్ జంగయ్య , ఉపాధ్యాయులు సత్యనారాయణ , ఆనంద్ కుమార్ రెడ్డి , రవీందర్ , రాజ్య లక్ష్మి , రుకియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి : కలెక్టర్



కోస్గి : ప్రజాపాలన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. గురువారం ఇటీవల స్వీకరించిన దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది యాప్‌లో నమోదు చేస్తున్నవాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ పంచాయతీ లకు గాను 11 గ్రామ పంచాయతీలు పూర్తయ్యాయని, నేటి తో నమోదు కార్యక్రమం పూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీకి సంబందించిన 16వార్డు ల నమోదు కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్‌కు తహసీల్దార్ తెలిపారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయో వాటినీ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషర్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



ఊట్కూర్ : మండల కేంద్రానికి చెందిన ఎల్లప్ప, గౌరమ్మల రెండవ కుమార్తె శివమ్మ సౌత్ జోన్ జాతీయస్థాయి షటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర షటటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విశ్రాంత పీఈటీ బీ. గోపాలం తెలిపారు. మక్తల్ పట్టణంలోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో ఉంటూ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గత డిసెంబర్ నెలలో తొర్రూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ షొటింగ్ బాల్ క్రీడాలో అసమాన క్రీడా నైపుణ్యతను చాటి సౌత్‌జోన్ జాతీయస్థాయి జూనియర్ బాలికల షటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విశ్రాంత పీఈటీ గోపాలం తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరుగు జాతీయ స్థాయి క్రీడాలో తెలంగాణ రాష్ట్రం బాలికల జట్టు తరఫున శివమ్మ ఆడుతున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు విద్యార్థి ఎంపిక కావటం పట్ల శివమ్మ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పీఈటీలకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా డీ వైఎస్ఓ వెంకటేష్ , శెట్టి , ఎస్సీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ బీ అనిత, శివమ్మకు అభినందించారు.

## క్రీడాకారులు క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి
- ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



మల్దకల్ : క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి సూచించారు. గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంకేంద్రంలో నూతన క్రీడా ప్రాంగణంలో మల్దకల్ మండలం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ ఆడి టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో తొలి సీఎం కేసీఆర్ క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రికెట్, కబడ్డీలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగిందని పేర్కొన్నారు. ఇలాగే భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్ కు కూడా సెలెక్ట్ కావాలని ఆకాంక్షించారు.యువత చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు.క్రీడలతో శారీరక, మానసికంగా ధృఢత్వం లభిస్తుందని ఈ సందర్భంగా సూచించారు. గత సంవత్సరం క్రీడాకారులకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తానని క్రీడాకారులకు ఇచ్చిన హామీ ప్రకారం..క్రీడాకారుల కోసం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు క్రికెట్‌లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఊరు, తల్లిదండ్రులు, గద్వాల కి పేరు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ముందుగా క్రీడాకారులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. నూతన క్రీడా ప్రాంగణానికి కొబ్బరికాయ కొట్టి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి , కేటీదొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ వీరన్న, బీఆర్ఎస్ సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటన్న, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ యాకోబు, ఎంపీటీసీ జయమ్మ నర్సింహులు, గోపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కో ఆప్షన్ మెంబర్ హైదర్, బీఆర్ఎస్ నాయకులు సత్యం రెడ్డి, సీతారాం రెడ్డి, అజయ్, చంద్రశేఖర్‌రెడ్డి నరేందర్, మధునాయకి , తిమ్మరాజు , పరుశురాముడు , మహేష్, గోవిందు , బద్రి, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



జోగులాంబగద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా ఎం.ఎ.ఎల్.డీ కాలేజీ గ్రౌండ్‌లో సీఐటీయూ కార్మిక సంఘం, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ),ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వీరన్న, బ్రైటస్టర్స్ హై స్కూల్ అయిజ ప్రిన్సిపాల్ ఎస్తేర చేతుల మీదుగా , అలాగే ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి చేతుల మీదుగా మొదటి, రెండవ, మూడవ,నాలుగవ, ఐదవ బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతి ప్రవళిక , రెండో బహుమతి టీ సరస్వతి, మూడో బహుమతి అనిత, నాలుగో బహుమతి గాయత్రి, 5 బహుమతి అఖిల అలాగే పాల్గొన్న పోటీదారులందరకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ , భారత స్వాతంత్ర ఉద్యమ వేగుచుక్క భగత్ సింగ్ పోరాట పుస్తకంతోపాటు పెన్ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మదా , రాజేష్ పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులు నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : జిల్లాలోని మున్సిపాలిటీలలో శానిటేషన్ పనులు చురుకుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ అన్నారు. గురువారం తన చాంబర్లో అన్ని మున్సిపాలిటీ కమిషనర్లు శానిటేషన్ ఇంచార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని మున్సిపాలిటీలలో పన్నులు సకాలంలో వసూలు చేయాలన్నారు. ప్రతి సంబంధిత అధికారి శానిటేషన్ పనులు ముమ్మారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

## కూలీల సంఖ్య పెంచాలి : డీఆర్‌డీఓ



ఊట్కూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని డీఆర్‌డీఓ గోపాల్‌నాయక్ సూచించారు. గురువారం మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని నర్సరీని డీఆర్‌డీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ నర్సరీలో జరుగుతున్న పనులను పరిశీలించి నర్సరీలోని పని విధానంపై ఆరా తీశారు. పనుల్లో వేగవంతం చేయాలని సూచించారు. నర్సరీలు గంగరేలా పండ్ల మొక్కలు, మునగకాయ ,మల్లె పూలు, కుంకుడు తదితర మొక్కలు పెంచాలని సూచించారు. అనంతరం ఉపాధి పనులను పరిశీలించారు. పనులను ముమ్మరంగా చేపట్టాలని, ప్రతిరోజు అధిక సంఖ్యలో కూలీలు వచ్చేటట్లు చూడాలని సూచించారు. కూలీలు పని ఎలా చేస్తున్నారు.. ఎంతమంది పనికి వచ్చారు.. తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి , ఈజీఎస్ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ లు గోపాల్, లక్ష్మీనారాయణ , శివ, మేట్ రామాంజనేయులు, కూలీలు పాల్గొన్నారు.

## నేటినుంచి చిన్నపోర్లలో సంత

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల శుక్రవారం ఉదయం 6:00 గంటలకు గ్రామంలోని రైతువేదిక వద్ద గ్రామ సంతను ప్రారంభించడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ మాలిపట్టి రవీందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి..

# 'మాస్టర్‌ప్లాన్'ను రూపొందించాలి

- కాడా ఏర్పాటుతో కొడంగల్‌కు మహర్దశ
- అధికారులతో ప్రత్యేక సమీక్ష
- నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష



కోస్గి : నియోజకవర్గ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని, అందుకు అవసరమైన ప్రణాళికలను సైతం సిద్ధం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కొడంగల్ నియోజకవర్గం మొత్తం అభివృద్ధి కోసం కొడంగల్ కేంద్రంగా కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా)ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడంగల్ నియోజకవర్గానికి అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్నారని నారాయణపేట జిల్లాలోని నాలుగు మండలాలు కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండమల్ మండలలు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయని వాటిని అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనాలు సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించే బాధ్యత తమ పై ఉందన్నారు. స్కిల్ అప్‌గ్రేడేషన్‌తో అనుసంధానించబడిన ఉపాధి కల్పన కార్యకలాపాలకు శిక్షణ, ఉత్పాదకతను పెంపొందించడానికి ప్రాథమిక అవస్థాపన పనులు, వినూత్న జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా, ప్రాంతం మొత్తం అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. విద్య, వైద్య పరంగా అభివృద్ధి ఇతర మౌలిక సదుపాయాల కల్పన, నేల,భూగర్భ జలాలతో సహా అన్ని సహజ వనరులను సమర్థవంతంగా ఏర్పాటు చేయుటకు సర్వం సిద్ధం చేయాలన్నారు. అనువైన పరిశ్రమలను, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించడం , ప్రోత్సహించడం కూడా దాని కార్యకలాపాలలో భాగం అవుతుందన్నారు.కాడా చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షించడానికి బడ్జెట్ మద్దతును అందించడానికి ప్రణాళికా విభాగం నోడల్ విభాగంగా ఉంటుందన్నారు. రోడ్డు విస్తరణ రాష్ట్ర రాజధానికి, మహబూబ్నగర్, నారాయణ పేట, వికారాబాద్ జిల్లా లకు అనుసంధానం చేస్తూ రోడ్ లను వెడల్పు చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలను పరిశీలించాలని ఆదేశించారు ఇప్పటివరకు ఆమోదం పొంది పనులు ప్రారంభం కానీవి ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.కొత్త పనులు చేపట్టడానికి సిద్ధం చేసుకోవాలన్నారు. సుందరీకరణ కు కావలసిన ప్రణాళిక ఏర్పాట్లను సిద్ధం చేయాలని,నియోజకవర్గం లో ఎలాంటి ఫిర్యాదు లు వచ్చిన వెంటనే స్పందించే విధంగా అధికారులు అప్రమత్తం ఉండాలని ప్రత్యేక అధికారిని సూచించారు. సిఎం రిలీఫ్ ఫండ్స్ కు సంభందించిన వినతులను కొడంగల్ క్యాంప్ కార్యాలయంలో తిసుకువడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశం లో కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్( కాడా ) వెంకటరెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శశిధర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో అందుబాటులోకి ఆసుపత్రి : ఎమ్మెల్యే

- ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



జోగులాంబ గద్వాల : 300 వందల పడకల ఆసుపత్రిని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి సమీపంలో 300 వందల పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను ఎమ్మెల్యే , కలెక్టర్ బీ.ఎం సంతోష్, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, స్థానిక సంస్థ కలెక్టర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌ని త్వరగా పనులు పూర్తి చేసి అన్ని రకాల వైద్య సదుపాయాలతో ఆసుపత్రి నిర్మాణం పనులను పూర్తి చేసి ప్రజల్లోకి అందుబాటులో తీసుకురావాలని సూచించారు. గతంలో 60 ఏళ్లుగా కాంగ్రెస్ పాలనలో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా శ్రద్ధ వహించి విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వైద్య సంబంధించిన పరికరాలను వైద్యులను అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించి ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రజలకు ఇక్కడనే వైద్యం అందించే విధంగా కృషి చేసినట్లు పేర్కొన్నారు.వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో గద్వాల పట్టణంలో 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, త్వరలో పనులను పూర్తి చేసి పేదలకు వైద్య సదుపాయం అందించే విధంగా కృషి చేస్తామన్నారు. నూతనంగా ఏర్పాటైనా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి కూడా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులపై తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వం ఏ విధంగా మాకు సహక రించిందో అదే విధంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తో కూడా మాట్లాడి అభివృద్ధికి సహకరించాలని మంత్రిని ఇటీవల కలిసి కోరగా సాపేకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆసుపత్రితో పాటు నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులు కూడా కొనసాగుతూనే వాటిని కూడా కొత్త ఏర్పాటుప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు పూర్తి కావడం జరిగిందని,మౌలిక సదుపాయాలను, విద్యుత్ తదితర వాటిని త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రి ప్రారంభం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్, ఆర్డీఓ, తహసీల్దార్, డీఎంహెచ్ఓ, కౌన్సిలర్స్ మురళి, శ్రీను, నరహరి గౌడు, కృష్ణ, మహేష్ , నాగరాజు, సర్పంచ్ వాసు బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, నరసింహ రెడ్డి, కోటేష్, రంజిత్, రిజ్వాన్, రామకృష్ణ శెట్టి, బంగి సుదర్శన్, భగీరథ వంశీ,చంద్రశేఖర్, వినోద్, మున్సిపల్ కమిషనర్, హాస్పిటల్ సూపరిం టెండెంట్, వైద్యులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల్ : విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదేశించారు. గురువారం జోగుళాంబ గద్వాల పట్టణంలోని బీసీ,ఎస్సీ, సంక్షేమ హాస్టల్‌లను అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్లోని వంటగదిని, భోజనశాల,డార్మిటరీలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీ లించారు. హాస్టల్ పిల్లలతో కలెక్టర్ మాట్లాడారు. ఉదయం ఏం తిన్నారని అడుగగా కిచిడీ తిన్నామని విద్యార్థులు సమాధానం ఇచ్చారు.రికార్డ్స్ అన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని, విద్యార్థులకు పాలు, గుడ్లు, అరటిపళ్ల ఇవ్వాలని వార్డెన్‌కు ఆదేశించారు. పిల్లలు ఎందుకు తక్కువ ఉన్నారని వార్డెన్ ను అడుగగా కొంతమంది పిల్లలు ఊళ్లకి వెళ్లారని వార్డెన్ సమాధానం ఇచ్చారు. అందుకు కలెక్టర్ చదువుకునే పిల్లలు బడిలో ఉండాలని, స్కూల్‌పూర్తయిన తర్వాతనే వెళ్లాలని అన్నారు. ఎట్టి పరిస్థితిల్లో పిల్లలు బడిలో ఉండేటట్టు చూడాలని అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు.అనంతరం చింతలపేట లోని బాలుర ఉన్నత పాటశాలను తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి 8, 9, 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కొంత మంది యూని ఫార్మ్ లేని విద్యార్థులను గమనించి విద్యార్థులకు యూనిఫారమ్ ఎందుకు లేదని ప్రదానోపద్యాయులను అడిగారు.విద్యార్థులకు స్కూల్ డ్రస్, బ్యాడ్జీ , హాజరు శాతం క్లాసల వారీగా తప్పనిసరిగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ సంవత్సరం 10/10 మార్కులు వచ్చేలా చూడాలని అన్నారు. అన్ని స్కూల్స్‌లో విద్యార్థులకు స్కూల్‌డ్రెస్, బ్యాడ్జీ, హాజరు,మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని ఇంచార్జి జిల్లా విద్యాదికారికి ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రదానోపాధ్యాయుడికిమెమో జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఇంచార్జ్ డీఈఓ ఇందిర, హైస్కూల్ హెచ్ఎమ్,ఆనంద్ నిలయం వార్డెన్, ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



కోస్గి : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల పిల్లలు చదువుకునే వసతి గృహాలు, పాఠశాలల్లో పరిశుభ్రతను పాటించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోస్గి, గుండుమల్ మండల పరిధిలోని ఎస్సీ, బాలికల, బాలుర వసతీ గృహాలను, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలలో మరియు పాఠశాలలను పరిశుభ్రతలు పాటించాలని ఆదేశించారు. వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల వివరాలు, వారిసంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారని, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. వసతి గృహాల పరిసరాలను పరిశీలించి డ్రైనేజీ వ్యవస్థ క్రమబద్ధీ కరించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి రెండు రోజులకు ఒకసారి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వ్యర్థాలను తీసుకెళ్లాలని కమిషనర్ ను ఆదేశించారు. ఒక్క రూంలో ఎంత మంది విద్యార్థులు ఉంటున్నారు. ఎన్నో తరగతి చదువు తున్నారు. చదువుకోడానికి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొం టున్నారా.. నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా.. లేదా. సమయానికి భోజనాలను అందిస్తున్నారా.... వార్డెన్లు వసతి గృహాలలో ఉంటున్నారా.. ఎప్పటి వరకు ఉంటున్నారని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ పనిచేస్తుందా లేదా మరుగుదొడ్లు,మూత్రశాలలు, వసతి గృహ అవరణలను పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ డీఈ బాబురావు, మున్సిపల్ కమిషర్ శశిధర్ , అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టుబడ్డ వాహనాలకు వేలం

- మద్యనిషేధం శాఖ అబ్కారీ ఎస్సై అనంత రెడ్డి

ఉండవల్లి : పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు మద్య నిషేధం శాఖ అధికారి అనంతరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం అలంపూరు సర్కిల్ పరిధిలోని అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ మద్య నిషేధం శాఖ ఆదేశాల మేరకు పట్టుబడ్డ వాహనం యూనిక్ హీరో హెూండాను శుక్రవారం ఉదయం 11 గంటలకు అబ్కారీ శాఖ ఆఫీస్ కార్యాలయం ముందు వేలం నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని కోరారు. వేలంలో పాల్గొనేవారు ధరావత్ చెల్లించి పాల్గొనాలని సూచించారు.

**ఉపాధి పనులు కల్పించాలి..**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించాలని మండలంలోని బొంకూరు గ్రామ ఉపాధి కూలీలు , స్థానికులు కోరుతున్నారు. పనులు లేక కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కూలీ లక్ష్మీ మద్దమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో దాదాపు 500 జాబ్ కార్డులున్నాయని, వారందరికీ పనులు కల్పించి ఉపాధి హామీని సమగ్రంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



## వడ్డె ఓబన్నకు ఘన నివాళి

నర్వ : స్వాతంత్ర సమరయోధుడు, ఉక్కుమనిషి వడ్డే ఓబన్న జయంతిని నర్వ మండలంలోని రాంపురంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వడ్డెర సంఘం నర్వ మండల అధ్యక్షుడు కర్ణ రవి కుమార్,గ్రామ అధ్యక్షుడు వడ్డె మనోహర్, ఉపాధ్యక్షులు కొన్నింటి రాములు,వడ్డెర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో ఓబన్న చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాంటి గొప్ప మహనీయుడి విగ్రహాన్ని కుల,మతాలకు అతీతంగా గ్రామంలో అందరి సహకారంతో ఏర్పాటు చేసుకుందామని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగిన గుర్తింపు లభిస్తే సంచార జాతి వడ్డెర కులానికే కాదు బడుగు బలహీన వర్గాలకు సమాజంలో గౌరవం లభిస్తుందనీ ఆ సంఘం మండల అధ్యక్షుడు వడ్డె రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె రవికుమార్, రాంపూర్ గ్రామ అధ్యక్షుడు వడ్డె. మనోహర్, ఉపాధ్యక్షులు కొన్నింటి రాములు, వడ్డె. సిద్ధన్న, రాంపూర్ గ్రామ వడ్డెర సంఘం నాయకులు, రాంపూర్ గ్రామ సర్పంచ్ కొత్తకోట సుచరిత రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ఉప్పరి పద్మమ్మ వెంకటేష్, , కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు నాగన్న గారి నరసింహారెడ్డి, నాగన్న గారి అనిల్ కుమార్ రెడ్డి,బీ ఆర్ ఎస్ నాయకురాలు, వార్డు మెంబర్ కలాలి లలితమ్మ, నాగన్నగారి మురళీధర్ రెడ్డి, బీఆర్ఎస్ దళిత నాయకులు లావ ,శంకర్, ఎం.చిన్నశంకర్, వివిధపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. భద్రం

- సంక్రాంతి సందర్భంగా జిల్లా ప్రజలు, అధికారులకు ముందస్తు శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో చాలా మంది స్వగ్రామాలకు వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని, గ్రామాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. పండగ దృష్ట్యా చోరీల నియంత్రణకు ప్రజలను అప్రమత్తం చేస్తూ రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీలు నిర్వీరామంగా నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు దొంగతనా నిర్మూలనకు క్రైమ్ పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్న పిల్లలు పతంగులు ఎగురవేసే సమయం లో తల్లి తండ్రులు పిల్లలని గమనిస్తూ ఉండాలనీ సూచించారు. పిల్లలు పతంగు లు ఎగురవేసే సమయంలో మంజాతో జాగ్రత్తగా ఉండాలని వాటి ద్వారా చేతులు, శరీర భాగాలు కట్టయ్యే అవకాశం ఉంటుందని, పిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సెలువులలో చెరువులు,బావులు, కుంటల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు.

**పోలీసుల సూచనలు..**

నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు,తమతోపాటే వాటిని తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సుల్లో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా నారాయణపేట పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి.

## పాగుంట స్వామిని దర్శించుకున్న నాయకులు



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలో పాగుంట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం అమావాస్య సందర్భంగా పాగుంట వెంకటేశ్వర స్వామి వారిని టీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ గడ్డం కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని సకలజనులందరూ సంతోషంగా ఉండాలని అందరికీ మేలు జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.